# KBN COLLEGE:: VIJAYAWADA

## NSS UNITS

### Distribution of groceries at old age home

NSS Units in collaboration with Department of Commerce & Management distributed the groceries on 21.5.2024 at CORNER STONE OLDAGE HOME, located at Patapadu - Kandrika Road. KBN College Vice Principal Dr.M.Venkateswara Rao contributed Rs 1000 in memory of his father Sri M.Siva Sankara Rao (late) in this noble cause . The inmates of home felt very happy and appreciated the NSS volunteers of the college for the responsibility towards the society. NSS Programme Officers Sri D. Pawan kumar , Ms.P.Kalma Begum , Sri N.Sambasivarao , Sri J.Srinivas Rao and NSS UNITS members SRI M.Santhi Babu, Smt .P.Gowthami Devi ,Ms.Sita Ratnam , Sri Jayavardhan extended their services for distribution.





















**సాక్షి**

# సమాజానికి అండగా ఉండాలి

**వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):** విద్యార్థులు సామాజిక బాధ్యతలను పెంపొందించుకొని సమాజానికి అండగా ఉండాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యాన నగరానికి శివారు ప్రాంతంలో ఉన్న కార్నర్ స్టోన్ ఓల్డేజ్ హోమ్‌కు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీవోల ఆధ్వర్యంలో విద్యార్థులు వృద్ధాశ్రమానికి వెళ్లి నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు పరిస్థితులను అవగాహన చేసుకోవాలన్నారు. విద్యార్థులు అట్టడుగువర్గాలకు అండగా ఉండాలని సూచించారు. తోటి మానవులకు సేవ చేసిన వారు భగవంతుడికి సేవ చేసినట్లేనని సూచించారు. విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు డి.పవన్‌కుమార్, ఎన్. సాంబశివరావు, జెడ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



**నిత్యావసర వస్తువులను అందిస్తున్న కళాశాల ప్రతినిధులు**

22/05/2024 | Vijayawada(Vijayawada Central) | Page : 9
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి



## నిత్యావసర సరుకుల పంపిణీ

**వన్‌టౌన్, మే 21:** కేబీఎన్ కళాశాల ఎన్‌ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నగరానికి శివారు ప్రాంతంలో ఉన్న కార్నర్‌స్టోన్ వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎన్‌ఎస్ఎస్ పీవోల ఆధ్వర్యంలో విద్యార్థులు వృద్ధాశ్రమానికి వెళ్లి నిత్యావసర వస్తువులను అందచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాలకు అండగా ఉండే విధంగా విద్యార్థులు తమ భవితను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఎన్‌ఎస్ఎస్ పీవోలు డి.పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు, జెడ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం



కెబిఎన్ ఎస్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ

## సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలి

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** విద్యార్థులు సామాజిక బాధ్యతలను పెంపొందించుకొని సమాజానికి అండగా ఉండాలని కాకరపర్తి భావనారాయణ కళాశా ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నగరానికి శివారు ప్రాంతంలో ఉన్న కార్నర్ స్టోన్ ఓల్డేజ్ హోమ్‌కు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీవోల ఆధ్వర్యంలో విద్యార్థులు వృద్ధాశ్రమానికి వెళ్లి నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలోని పరిస్థితులను అవగాహన చేసుకోవాలన్నారు. సమాజంలోని అట్టడుగువర్గాలకు అండగా ఉండే విధంగా విద్యార్థులు తమ భవితను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. తోటి మానవులకు సేవచేసిన వారు భగవంతుడికి సేవ చేసినట్లేనని సూచించారు. విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒలు డి.వపన్‌కుమార్, ఎన్.సాంబశివరావు, జెడ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతతో మెలగాలి



వృద్ధులకు సరకులు అందిస్తున్న ఎన్ఎస్ఎస్ అధికారులు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** విద్యార్థులు సామాజిక బాధ్యతతో మెలగాలని ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు ఎన్.సాంబశివరావు, పవన్‌కుమార్ అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నగర శివారు ప్రాంతంలో ఉన్న కార్నర్‌స్టోన్ వృద్ధాశ్రమంలో మంగళవారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. విద్యార్థులు సమాజసేవకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

## సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలి



విజయవాడ, మే 21 (ప్రభ న్యూస్) : విద్యార్థులు సామాజిక బాధ్యతలను పెంపొందించుకొని సమాజానికి అండగా ఉండాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నగరానికి శివారు ప్రాంతంలో ఉన్న కార్నర్ స్టోన్ ఓల్డేజ్ హోమ్‌కు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీవోల ఆధ్వర్యంలో విద్యార్థులు వృద్ధాశ్రమానికి వెళ్లి నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలోని పరిస్థితులను అవగాహన చేసుకోవాలన్నారు. సమాజంలోని అట్టడుగువర్గాలకు అండగా ఉండే విధంగా విద్యార్థులు తమ భవితను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు డీ వపన్‌కుమార్, ఎన్ సాంబశివరావు, జెడ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

22/05/2024 | Vijayawada | Page : 9
Source : http://epaper.prabhanews.com/